పెన్ పవర్
ప్రకాశం



# నగర ప్రజలకు త్రాగునీటి కష్టాలు

## కొత్త ఫిల్టర్ బెడ్లో ఆగిన మోటర్ మరమ్మత్తులు చేయించని అధికారులు

**కార్పొరేషన్. ఒంగోలు. పెన్ పవర్. మార్చ్ 3**

ఒంగోలు నగర ప్రజలకు దాహం కేకలు వేసవి ముందే వచ్చేసాయి. నగరంలో రెండు ఫిల్టర్ బెట్టల ద్వారా శివారు కాలనీలతో పాటు పట్టణంలో ప్రజలందరూ కూడా త్రాగునీరు సరఫరా చేస్తుంటారు. కొత్త ఫిల్టర్ బెడ్డు వెంగముక్కలపాలెం రోడ్డులో ఉంది. అక్కడ ఒక మోటార్ చెడిపోయి వారం రోజులు గడుస్తున్న ఇంజనీరింగ్ అధికారులు పట్టించుకోలేదు. దీంతో నగరంలో ప్రజలకు సకాలంలో అందాల్సిన త్రాగునీరు అందక ఇబ్బందు పడుతున్నారు. మామూలుగానే నాలుగు రోజులకు ఒకసారి నగర ప్రజలకు నీరు అందిస్తున్నారు. అవి కూడా సక్రమంగా రాక నీటి కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు. మోటారు రిపేరు కారణంగా ఉదయం పంపింగ్ కావాల్సిన సమయాల్లో పంపిణీ చేయలేకపోవడంతో ఒక ప్రాంతానికి అందించాల్సిన నీరు దాదాపు 12 గంటల ఆలస్యం పడుతుంది. ఉదయం 5 గంటల నుండి ఒక ప్రాంతానికి త్రాగునిరు విడుదల చేస్తారు. కానీ ఆ ప్రాంతానికి ఇప్పుడు రాత్రి 10 గంటలకు నీరు విడుదల చేసే అవకాశం ఉందని స్థానికంగా నీరు విడుదల చేసే సిబ్బంది ప్రజలకు తెలియజేస్తున్నారు. అంటే సుమారు 12 గంటలసేపు ఆలస్యంగా నడుస్తున్నాయి అనేది అర్థం. ప్రభుత్వం ప్రజా ప్రతినిధులు ప్రతిరోజు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ప్రకటనలకు పరిమిత అవుతున్నాయని స్పష్టమవుతున్నాయి. వారం రోజుల క్రితం ఒక మోటర్ రిపేర్ అయితే దానిని బాగు చేయించాల్సిన ఇంజనీరింగ్ అధికారులు టాప్ ఇన్స్పెక్టర్ ఆ వైపు కన్నెత్తి చూడకపోవటం శోచనీయం. ప్రజల కు త్రాగునీరుని గతంలో రాత్రి సమయంలో కూడా వేలాపేలా లేకుండా నీరు అందిస్తుంటే దానిని ఒక క్రమప ద్ధతిలోకి తీసుకొచ్చి ఉదయం నుంచి రాత్రి 10:00 త్రాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేసి అదే విధంగా కొనసాగిస్తున్నారు. మోటార్ల రిపేరుతో మరల పాత పద్ధతి అమల్లోకి రావడంతో ప్రజలు నీటి కోసం ఎదురుచూస్తూ కళ్ళు కాయలు కాసేలాగా ఉంటున్నారు. ఇంజనీరింగ్ అధికారులు వెంటనే స్పందించి చెడిపోయిన మోటార్లకు మరమ్మతులు చేయించి ప్రతిరోజు ఇచ్చే సమయానికి ప్రజలకు తాగునీరు అందిస్తే ఈ వేషంలో నీటి కష్టాల నుంచి బయటపడతానికి అవకాశం ఉంది.

## నా భూమిని ఆన్ లైన్ నుండి

# ఎలా తీస్తారు రా..

## మీరు రౌడిలా అధికారుల అంటు మండిపాటు

## తహశీల్దారు కార్యలయం ఎదుట ఓ రైతు ఆగ్రహం

**ఆర్ సి ఇన్ చార్జీ**
**ఎర్రగొండపాలెంపెన్ పవర్ మార్చి 2**

నా కష్టార్జితంతో కోన్న భూమి నాపేరు మీదా ఆన్ లైన్లో ఉంటే ,నాకుతెలియకుండా ఎలా తీసేస్తారురా అంటు ఓ రైతు సోమవారం తహశీల్దారు కార్యలయిం ఎదుట అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసాడు.మండలంలోని చెన్నరాయునిపల్లికి చెందిన వెన్న నారయణ రెడ్డి తనవద్ద ఉన్న భూమి తాలుకు కాగితాలను చేతపట్టుకుని ఆవేశంతొ ఊగిపొతు, అధికారం ఉందని మీఇష్టం వచ్చినట్లు వీడి భూమి వాడికి వాడి భూమి వీడికి మార్చి భూముల విషయంలో తన్నుకుని చచ్చేలా చేస్తున్నారని,అధికారుల రౌడి లండిలునా అంటు కోపోద్రిక్తుడయ్యాడు. 1995లొ మా అన్నదమ్ములు అప్పులేదని మానాన్నకూ 4 ఎకరాల భూమిని రాసిచ్చారని, అందులో మానాన్న 2-40 సెంట్లు అమ్ముకున్నాడని అన్నాడు. అయితె అదే భూమిని వెన్ననారయణరెడ్డి అను నేను కొనుగోలు చేసి నాపేరుమీదా ఆన్ లైన్ చేయించుకున్నానని తెలిపాడు. 2014 లో నాపేరు మీదా అప్పుడు ఆన్ లైన్ ఉన్నందున బ్యాంకు నుండి 2 లక్షలు రుణం కూడ



తీసుకొవడం జరిగిందని,అయితే నా పేరుమీద ఉన్న ఆన్ లైన్ లో సగం ఎకరా 20 సెంట్లు వెన్నపెద్ద వెంకయ్య మీదా ఎక్కించారని వాపోయాడు.నాపేరు మీదా ఉన్న పొలం నా సంతకం లేకుండా ఎలా ఎక్కిస్తారు,నేను ఏమైన అమ్మానా అంటు డిప్యూటి తహశీల్దారుతొ వాదులాడి కార్యలయం ఎదుట ఆగ్రహం వ్యక్తం చేసాడు. తహశీల్దారు కార్యలయం చుట్టు సంవత్సరాలు తరబడి తిరుగుతున్న న్యాయం జరగడం లేదని ,రాజకీయ పలుకుబడి ,డబ్బున్న బడాబాబులకు పనులు చేస్తున్నారని అన్నాడు.ఈ సంఘటన కార్యలయం వద్ద జరగడంతొ పనుల నిమిత్తం వచ్చిన వారు ఈ కార్యలయంలో అధికారులందరు పైసలుంటేనే పనులు చేస్తారని చర్చించుకున్నారు.

## నిర్దేశించిన గడువులోపు పి

# 4 సర్వే పూర్తి చేయాలి

## – జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా






**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 03**

జిల్లాలో జరుగుచున్న ఎంఎస్ఎంఈ సర్వే, పి - 4 సర్వే లపై ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలని, అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు ఏ. తమీమ్ అన్సారియా, మునిసిపల్ కమిషనర్లను, ఎంపిడిఓ లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో కలసి, గృహ నిర్మాణాల పురోగతి, ఎంఎస్ఎంఈ సర్వే, పి - 4 సర్వే, మిస్సింగ్ సిటిజన్స్ మ్యాపింగ్, సచివాలయ ఉద్యోగుల బయోమెట్రిక్ అటెండెన్స్, గ్రామ పంచాయతీల్లో పారిశుధ్య ఏర్పాట్లు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు, జాతీయ ఉపాధి హామీ పథకం అమలు, స్కూల్ టాయిలెట్స్ ఇన్స్పెక్షన్, తదితర అంశాలపై మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, ఏపీవోలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో జరుగుచున్న ఎంఎస్ఎంఈ సర్వే, పి-4 సర్వే లపై మునిసిపల్ కమిషనర్లు, ఎంపిడిఓలు ప్రత్యేక దృష్టి సారించి నిర్దేశించిన గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఎంఎస్ఎంఈ సర్వే ఈ నెల 15 లోగా సర్వే పూర్తి చేయాలని, అలాగే పి - 4 సర్వే ఈ నెల 4 వ తేదీ లోపు పూర్తీ చేయాలని, నిర్దేశించిన గడువులోపు సర్వేలను పుర్తిచేయకుండా అలసత్వం వహించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పథకంలో లబ్ధిదారులు వేగంగా ఇళ్ళు నిర్మించుకునేందుకు చర్యలు చేపట్టడంతో పాటు అవసరమైన పొజిషన్ సర్టిఫికెట్లను త్వరగా మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని కలెక్టరు ఆదేశించారు. సచివాలయ సిబ్బంది అందరూ వంద శాతం బయోమెట్రిక్ హాజరు వేసేలా చర్యలు తీసుకోవడంతో పాటు సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ హాజరుపై ప్రతి రోజు మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓలు, మునిసిపల్ కమినర్లను ఆదేశించారు. గృహ నిర్మాణాలకు సంబంధించి 90 రోజుల పని దినాలు లక్ష్యం మేరకు కల్పించాలని జిల్లా కలెక్టర్, ఎంపిడిఓలను ఆదేశించారు. జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద జరుగుచున్న పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ సమీక్షిస్తూ, ఎంపిడిఓ లు, ఏపిడీలు క్షేత్రస్థాయిలో పర్యటించి ఉపాధి హామీ పనులను పర్యవేక్షించడంతో పాటు ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు పూర్తి చేసేలా దృష్టి సారించాలన్నారు. క్షేత్ర స్థాయిలో జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమాలు పటిష్టంగా అమలు జరిగేలా ఎంపిడిఓ పూర్తి భాద్యత వహించాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జడ్పి సిఈఓ చిరంజీవి, ఆర్.డబ్ల్యూఎస్ ఎస్ఈ బాల శంకర రావు, హౌసింగ్ పిడి శ్రీనివాస ప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖాదికారి శ్రీనివాస రావు, డిపిఓ వెంకటనాయుడు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, సిపిఓ వేంకటేశ్వర రావు, వ్యవసాయ శాఖ జెడి శ్రీనివాస రావు, పశు సంవర్ధక శాఖ జేడి బేబి రాణి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి మునిసిపల్ కమీషనర్లు, డివెల్.డి.ఓ లు, ఎంపిడిఓ లు, ఈఓ పిఆర్డిలు, ఎపిఓ తదితరులు పాల్గొన్నారు.



# రోజురోజుకు ముదురుతున్న ఎండలు ఆందోళన చెందుతున్న ప్రజలు

**ఈ ఏడాది ఫిబ్రవరి మాసం నుంచే ప్రారంభమైన ఎండ తీవ్రత.**
**మార్చి నెల ప్రారంభంలో అధికంగా ఉంటున్న ఎండలు.**
**ఏప్రిల్ ,మే మాసాలను తలుచుకుంటూ మరింత ఆందోళన చెందుతున్న ప్రజానీకం.**
**వర్షాభావ పరిస్థితులతో వట్టిపోయి ఉన్నా చెరువులు, వాగులు, వంకలు.**
**విద్యార్థులను సైతం కలవర పెడుతున్న ఎండలు.**



**కొమరోలు పెన్ పవర్ మార్చి 2.**

ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. ముదురుతున్న ఎండలను చూస్తూ ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా ప్రతి సంవత్సరం మార్చి రెండవ వారం నుంచి ఎండలు ప్రారంభమై ఏప్రియల్ మాసంలో ఎండ తీవ్రత పెరిగి మే మాసానికి గరిష్ట స్థాయికి చేరుతూ ఉంటుండేది. అయితే ఈ ఏడాది అందుకు భిన్నంగా ఫిబ్రవరి ప్రారంభం నుంచే ఎండలు ప్రారంభమయ్యాయి. జనవరి, ఫిబ్రవరి మాసాలలో పగలంతా చల్లని వాతావరణం ఉంటూ రాత్రి వేళల్లో అధికంగా చలి ఉంటుండేది. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి మాసంలో పగలు ఒక మోస్తరు ఎండలు, రాత్రి వేళల్లో, ఉదయం, వేళలలో చలి ఉండింది. మిశ్రమ వాతావరణానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇక మార్చి మాసం ప్రారంభం నుంచి సూర్య భగవానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. భానుని భగభగలకు ప్రజలు ఆందోళన చెందుతూ ఇబ్బందులు పడుతున్నారు. పగలంతా రద్దీగా ఉండే ప్రధాన వీధులు మధ్యాహ్నం 11 గంటలకే పలచబడిపోతున్నాయి. ఇక ఒంటిగంట సమయంలో వీధులన్నీ నిర్మానుషంగా కనిపిస్తున్నాయి. దీనితో ప్రజలు ప్రయాణాలు చేసేందుకు కూడా సాహసించలేకపోతున్నారు. మార్చి మొదటి వారంలోనే వాతావరణ పరిస్థితులు ఇంత ప్రతికూలంగా ఉంటే ఇక ఏప్రిల్, మే, జూన్ మాసాలలో ఎండ తీవ్రత ఇంకెలా ఉంటుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది కొమరోలు మండలంలో వర్షాలు నామమాత్రంగా కురిసాయి. ప్రధాన చెరువులకు సరిపడినంత నీరు చేరలేదు. కేవలం చెరువులోని చిన్న చిన్న గుంతలు నిండేందుకు మాత్రమే వర్షాలు కురిసాయి. ప్రతి సంవత్సరం భారీ వర్షాలు కురిసి చెరువులన్నీ నిండి మార్చి మాసానికి కూడా చెరువులలో ఒక మోస్తరు స్థాయిలో నీరు కనిపించేది. అయితే ప్రస్తుతం పశుపక్షాదులు తాగేందుకు కూడా నీరు లేక చెరువులు, వాగులు, వంకలు వట్టిపోయి ఉన్నాయి. ఇక ఇప్పటిలో ఋతుపవనాల ప్రభావంతో గాని ,తుఫాన్ల ప్రభావంతో కానీ వర్షాలు కురిసే అవకాశం లేదు. దీనితో ఈ ఏడాది గరిష్ట స్థాయికి మించి ఎండలు కాసే అవకాశాలు ఉన్నాయంటూ ఇప్పటి నుంచే వాతావరణ శాఖ అధికారులు ప్రకటిస్తున్నారు. దీనితో ప్రజలు మరింత ఆందోళన చెందుతున్నారు. ఈ ఏడాది జూలై మాసం తర్వాత నైనా వర్షాలు కురిస్తే తప్ప వాతావరణం చల్లబడే అవకాశాలు కనిపించడం లేదు. ఎండ తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నందువల్ల వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకం కూలీలు, రోడ్ల మార్జిన్ లపై ఆధారపడి ఉంటున్న చిరు వ్యాపారులు మరింత ఆందోళనకు గురవుతున్నారు. ఇక ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు ఈ నెలలోనే ప్రారంభం కానున్నాయి. వచ్చే నెలలో డిగ్రీ పరీక్షలు ఉంటాయి. దీనితో విద్యార్థులు తమ ఇళ్ల నుంచి పరీక్ష కేంద్రాలకు చేరి పరీక్షలు రాసి తిరిగి ఇళ్ళకు చేరేందుకు విద్యార్థులను ఎండలు భయకంపితులను చేస్తున్నాయి. కలశాలలు కూడా ఏప్రిల్ చివరి వరకు నిర్వహించవలసి ఉన్నందున అటు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఎండ తీవ్రతను తలుచుకుంటూ కలవర పడుతున్నారు.

# పాతాళ నాగేశ్వరుని దర్శించుకుని అభిషేకించిన మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు దంపతులు

అమ్మవార్లకు కుంకుమ పూజ,
నాగులకు ప్రత్యేక పూజలు
దేవత మూర్తులకు పట్టు వస్త్రాల సమర్పణ
వేదాశీస్సులు అందజేసిన వేద పండితులు
వేదపండితులకు పట్టు
వస్త్రాలు సమర్పించిన అన్నా దంపతులు











**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 3**

గిద్దలూరు పట్నం లో సగిలేరు నది ఒడ్డున పురాతనమైన, గంగా ,పార్వతి సమేత పాతాలనాగేశ్వర స్వామిని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్నా రాంబాబు , ఆయన సతీమణి దుర్గా కుమారీ లు సోమవారం నాడు దర్శించుకొని పాతాళ నాగేశ్వరుని కి ఆలయ ప్రధాన అర్చకులు దుర్భాక అనిల్ శాస్త్రీ ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి పట్టు వస్త్రాలను సమర్పించారు అర్చకులు నమక ,చమకంలతో మహాన్యాస రుద్రాభిషేకం నిర్వహించారు , అన్నా దంపతుల కు పంచామృత తీర్ధ ప్రసాదాల నొసంగారు. అనంతరం గంగా, పార్వతులకు అన్నా దంపతులు కుంకుమార్చన , పుష్పదలార్చన నిర్వహించి అమ్మవార్లకు పట్టు చీరలు సమర్పించారు, అశ్వధా వృక్షం వద్ద వెలసిన నాగులకట్టను సందర్శించి నాగుల వద్ద దీపాల వెలిగించి ప్రత్యేక పూజలు ,పంచామృత అభిషేకం నిర్వహించి చెల్లించుకున్నారు. ముఖ మండపం లో వేదపండితులు అన్నా దంపతులకు స్వామి, అమ్మవార్ల శేషవస్త్రాల సమర్పించి వేదాశీస్సులు అందజేశారు స్వామి వారి తీర్ధప్రసాదాల నొసంగారు, పూజాకార్యక్రమాల నిర్వ హించిన వేదపండితులకు అన్నా దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ చిక్కుడు శ్రీనివాసులు, నగరపంచాయతీ వైస్ చైర్మన్ ఆర్డీ రామకృష్ణ , కౌన్సిలర్ బాలంకి రెడ్డి , పోలేపల్లి శివ , చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ఈశ్వర్, సూరే సుబ్రహ్మణ్యం శివాపురం ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ నారాయణస్వామి ఆదాయం రూ. 1,59,150/-



**చంద్రశేఖరపురం,పెన్ పవర్, మార్చి 3**

చంద్రశేఖరపురం మండలం మిట్టపాలెం గ్రామంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ నారాయణస్వామి వారి దేవస్థానంనకు ఆదివారం ఆదాయం రూ.1,59,150 లు వచ్చినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహాబాబు తెలిపారు. టికెట్లు అమ్మకం ద్వారా ఆదాయం రూ.48,830 లు. లడ్డు ప్రసాదం అమ్మకం ద్వారా ఆదాయం రూ.22,760 లు. అన్నదానం విరాళముల ద్వారా ఆదాయం రూ.82,044 లు. పంచామృత అభిషేకం నకు విరాళముల ద్వారా ఆదాయం రూ.5,516 లు వచ్చినట్లు తెలిపారు. అన్నదానంనకు గూడురు వాస్తవ్యులు మంచికంటి పుల్లయ్య విజయలక్ష్మి రూ.44,116 రూపాయలను పామూరు మంచికంటి మధుసూధన్ రావు చేతుల మీదుగా ఆలయ కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహాబాబు కు అందజేశారు.

## ఇంటర్మీడియట్ బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ...కదిరి పార్థసారథి



**చంద్రశేఖరపురం. పెన్ పవర్, మార్చి 3**

కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రటరీ- కరస్పాండెంట్ కదిరి పార్థసారథి వారి సొంత నిధులతో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహాన్ని సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారి వసతి మరియు భోజన సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు.మరియు బాగా చదువుకొని పరీక్షల్లో రాణించి మంచి మార్కులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు తిరుపతయ్య,ఉపాధ్యాయులు వెంకట రామయ్య, రవిబాబు,రవీంద్ర ,నాగేశ్వర రావు,కొండయ్య,మాజీ ఎంపీటీసీ మునగల నారాయణ రెడ్డి,మూరం కాశిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## దశ దిన ఖర్మ కార్యక్రమంలో కదిరి పార్థసారథి



**చంద్రశేఖరపురం,పెన్ పవర్, మార్చి 3**

ఆనికాలపల్లి గ్రామానికి చెందిన కామిరెడ్డి చిన్న వెంకట రెడ్డి దశ దిన ఖర్మ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కదిరి బాబురావు విద్యాసంస్థలు సెక్రటరీ - కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొని వెంకట రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు మునగల నారాయణ రెడ్డి,మూరం కాశిరెడ్డి, చెన్నయ్య, సిరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల రక్షణ సామగ్రిని సెక్రటరీలకు అందజేసిన ఎంపీడీఓ



**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 03**

పరిశుభ్రమైన వాతావరణం కోసం నిరంతరం కష్టపడే పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన భద్రత కిట్లను అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టగా, వాటికి సంబంధించి మండల అభివృద్ధి కార్యాలయానికి వచ్చిన భద్రత సామగ్రి కిట్లను మండలం పరిధిలోని అన్నీ పంచాయితీలలో గల సెక్రటరీలకు స్థానిక మండల అభివృద్ధి అధికారి వై.వెంకటేశ్వరరావు సోమవారం అందజేశారు. వివరాలలోనికి వెళితే మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో గల పారిశుద్ధ్య కార్మికులు అయిన క్లాప్ మిత్ర, క్లాప్ మిత్ర షెడ్లకు గ్లౌజులు, బూట్లు మరియు రేడియం జాకెట్లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి పంపిణీ చేశారు. ఈ భద్రత సామగ్రిని పారిశుద్ధ్య కార్మికులకు త్వరగా అందజేసి, ఈ భద్రత సామగ్రి ధరించి విధులకు హాజరయ్యేలా చూడాలని ఎంపీడీఓ వెంకటేశ్వరరావు సెక్రటరీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో అందరూ పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## వీరేపల్లి అంగన్వాడీలో బేటీ బచావో-బేటీ పఢావో కార్యక్రమం

### గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహణ






**గుడ్లూరు, పెన్ పవర్, మార్చి 03**

మండలంలోని వీరేపల్లి అంగన్వాడీ-1 కేంద్రంలో బేటీ బచావో-బేటీ పఢావో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉలవపాడు ప్రాజెక్టు పరిధి వీరేపల్లి సెక్టారులో ఉన్న వీరేపల్లి పంచాయితీలోని వీరేపల్లి-1 అంగన్వాడీ కేంద్రం నందు బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం సూపర్వైజర్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం నందు గర్భిణులు, బాలింతలకు బాల్య వివాహాల గురించి, ఆడపిల్లల డ్రాప్ ఔట్ ల గురించి అంగన్వాడీ కార్యకర్తలు వివరించారు. అనంతరం బాల్య వివాహాల వలన వచ్చే అనర్థాలు మరియు ప్రసవ సమయంలో వచ్చే ఇబ్బందుల గురించి కూడా వివరించారు. అంగన్వాడీ కార్యకర్త పద్మావతి మాట్లాడుతూ ఆడపిల్లను రక్షించండి- ఆడపిల్లలకు చదువు చెప్పండి అనే ఉద్దేశ్యంతో బాలికల సంక్షేమం కోసం, వారి చదువుల కోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకం ఈ భేటీ బచావో-బేటీ పఢావో కార్యక్రమం అని ఆమె తెలిపారు.

బాలికల అభివృద్ధికి , వారి సంరక్షణ గురించి ప్రభుత్వం తీసుకు వచ్చిన ఈ కార్యక్రమాన్ని ముందుకు విజయవంతంగా తీసుకువెళ్ల వలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని ఆమె అన్నారు. అనంతరం గ్రామములో ఈ కార్యక్రమాన్ని అవగాహన కల్పించే విధముగా ఫ్లెక్సీ సహాయంతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు వై.నాగరాజి, వై.బీ.ప్రస్సన్న రాణి, కె.పద్మావతి, వీ.కళ్యాణి మరియు ఆయాలు, చిన్నారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల మండలం రామాపురంలో మాజీ ఎమ్మెల్యే

### అన్నా దంపతుల ప్రత్యేక పూజలు



**గిద్దలూరు పెన్ పవర్ మార్చి3**

రాచర్ల మండలం రామాపురం గ్రామంలో సుప్రసిద్ధ దేవాలయం సిద్ది బైరవేశ్వర స్వామి దేవస్థానంలో మాజీ ఎమ్మెల్యే శ్రీ అన్నా రాంబాబు,దుర్గాకుమారి దంపతులు మహాశివరాత్రి పర్వదినం అనంతరం వచ్చిన మొదటి సోమవారం నాడు ప్రత్యేక పూజలు' నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు శైవాగమ నియమానుసారం అభిషేకాది పూజలు వారిచేత చేయించారు.

## భూముల రీ సర్వే పారదర్శకంగా నిర్వహిస్తాం

### కనిగిరి ఆర్డీవో కేశవర్ధన్ రెడ్డి



**పొదిలి, పెన్ పవర్ మార్చి 3**

భూముల రీ సర్వే కార్యక్రమం పారదర్శకంగా జరుగుతుందని అందులో ఎటువంటి అపోహలు పడాల్సిన పనేలేదని కనిగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి కేశవర్ధన్ రెడ్డి చెప్పారు సోమవారం నాడు మండల కేంద్రమైన మర్రిపూడి మండల రెవెన్యూ కార్యాలయంలో జరిగిన స్పెషల్ గ్రీవెన్స్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు ఈ సందర్భంగా ఆర్ డి ఓ కేశవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ భూముల రీ సర్వే సమయంలో ఆయా భూములకు సంబంధించిన రైతుల సమక్షంలోనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు రెవెన్యూ సదస్సుల ద్వారా కనిగిరి డివిజన్ పరిధిలో 4900 అర్జీలు అందాయని, వాటిలో ప్రస్తుతం 500 అర్జీలు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని ఆర్డిఓ కేశవర్ధన్ రెడ్డి చెప్పారు జీరో అవార్డు కింద భూములు కోల్పోయిన వారి జాబితాను ప్రభుత్వానికి పంపించడం జరిగిందని, ప్రభుత్వం నుండి అనుమతి రాగానే నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందిస్తామన్నారు గార్ల పేట ఎస్టీ కాలనీలో అర్హులైన వారందరికీ మంత్రి ఆదేశాల మేరకు, ఇండ్ల స్థలాలు, వాటికి సంబంధించిన పట్టాలను ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు మండల తహసిల్దార్ జ్వాలా నరసింహారావు మాట్లాడుతూ ప్రత్యేక గ్రీవెన్స్ డే లో మొత్తం పది అర్జీలు వచ్చాయని, వాటిని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జగదీష్, గృహ నిర్మాణ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ భూపతి, ఐ సి డిఎస్ సూపర్వైజర్ సుచరిత, ఏ పి ఓ రాంబాబు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.




## అవినీతి అక్రమాలు అరికట్టాలి

### రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 3**

తహసిల్దార్ కార్యాలయంలో జరుగుతున్న అవినీతిని, లంచగొండితనం ను అరికట్టాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఏపీ రైతు సంఘం అధ్యక్ష కార్యదర్సులు అంకేపల్లి వెంకటేశ్వర్లు, ఎం రత్నారెడ్డిలు తెలిపారు. పలువురు రెవెన్యూ సిబ్బంది అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారన్నారు. లంచం తీసుకుని ఒకరి భూమిని మరొకరి పేరు మీద అక్రమంగా మార్పులు చేస్తున్నారని, అసలైన భూ యజమానులకు అన్యాయం చేస్తున్నారని, రాజకీయ ఒత్తిడి లకు లోనై రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ప్రజలు, రైతుల సమస్యల పరిష్కారం పట్ల అలసత్వం వహిస్తూ, సమస్యలను పరిష్కరించకుండా నెలల తరబడి కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారని వీటిని సంస్కరించాలని కోరుతూ ఈనెల ఆరవ తేదీ నుంచి ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా 6వ తేదీ తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. తదుపరి 10వ తేదీ న ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం, 17వ తేదీన కలెక్టర్ గారికి రాయబారం కార్యక్రమం, ఆ తర్వాత స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడతామని తెలియజేశారు. ఆ మెరకు సోమవారం డిప్యూటీ తహసిల్దార్ పి వెంకటేశ్వర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం అధ్యక్షులు అంకేపల్లి వెంకటేశ్వర్లు, సన్నపురెడ్డి తిరుపతిరెడ్డి, గుర్రం లక్ష్మయ్య, ఊసా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రాజుపాలెం కేజీబీవీలో పోలీసుల ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు

**జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికలకు వ్యాసాసన పోటీలు నిర్వహణ.**

**జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఆదేశాలతో కార్యక్రమాలు నిర్వహణ.**

**కొమరోలు ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పవన్ కుమార్.**






**కొమరోలు పెన్ పవర్ మార్చి 3**

కొమరోలు మండలం రాజుపాలెం లో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో సోమవారం కొమరోలు ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈనెల 8వ తేదీన జరిగే జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలికలకు మహిళాభ్యుదయం, మహిళా సాధికారత పై అవగాహన పెంచేందుకు వీలుగా జిల్లా ఎస్పీఆర్ దామోదర్ ఐపీఎస్ పాఠశాలలు, కళాశాల లో చదువుతున్న బాలికలకు వ్యాస రచన ,వకృత్వ, చిత్రలేఖనం తదితర పోటీలు నిర్వహించాలని ఆదేశించారని ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పవన్ కుమార్ తెలిపారు .అందులో భాగంగా సోమవారం రాజుపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న బాలికలకు మహిళా అభ్యుదయం, మహిళల సాధికారిక అనే అంశాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఆ సందర్భంగా ఏర్పాటుచేసిన వ్యాసరచన ప్రారంభోత్సవ కార్యక్రమానికి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం ప్రిన్సిపాల్ మంద రోజ్ సులోచన అధ్యక్షత వహించగా, కొమరోలు ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పవన్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు .ఆ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర ఎంతో ఉన్నదని, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందినప్పుడే సమాజం పురోభివృద్ధి సాధిస్తుందని తెలిపారు.బాలికలు బాల్యం నుంచే మహిళాభ్యుదయం, మహిళా సాధికారిక పై అవగాహన కలిగి ఉండాలన్నారు.బాలికలను చైతన్యవంతులు చేసేందుకు వీలుగా జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ఐపీఎస్ ఈనెల 8న జరిగే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలలో చదువుతున్న బాలికలకు వ్యాసరచన, వకృత్వ ,చిత్రలేఖనం తదితర అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించాలని ఆదేశించారని ఆయన తెలిపారు.కావున బాలికలు వ్యాససన పోటీలలో పాల్గొని మహిళా అభ్యుదయం, మహిళల సాధికారిక తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.అనంతరం వ్యాసరచన పోటీలు నిర్వహించగా ఏఎస్ఐ పవన్ కుమార్ ,ప్రిన్సిపాల్ రోజ్ సులోచన ,రాజుపాలెం మహిళా పోలీస్ పర్యవేక్షించారు. తమ విద్యాసంస్థలో చదువుతున్న బాలికలను చైతన్యవంతులు చేసేందుకు వ్యాసరచన పోటీలు నిర్వహించేందుకు ఆదేశించిన జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ కు, కొమరోలు ఇన్చార్జి స్టేషన్ హౌస్ ఆఫీసర్ పవన్ కుమార్ కు కేజీబీవీ ప్రిన్సిపాల్ రోజ్ సులోచన ధన్యవాదాలు తెలిపారు.

## నాగమ్మ తల్లి దేవాలయం పునర్నిర్మాణము







**దొనకొండ మార్చి 03 పెన్ పవర్**

మండల కేంద్రంలో కనకదుర్గమ్మ దేవాలయం దగ్గర వేంచేసి ఉన్న ప్రత్యక్ష నాగమ్మ తల్లి దేవాలయం పుననిర్మాణము చేయుటకు ఎర్రబాలెం గ్రామం నివాసి ముచ్చు చిన అంకయ్య రోజమ్మల కుమారుడు ముచ్చు వెంకటరమణ వారి ధర్మపత్ని సుజాత గత 20 సంవత్సరముల నుండి ఇక్కడ దేవాలయం నిర్మాణం చేయాలని మొక్కుకొనగా ఆ తల్లి అనుగ్రహం వలన ఈ రోజున సుమారు 60 లక్షల రూపాయలతో దేవాలయం నిర్మాణమునకు భూమి పూజ నిర్వహించారు సోమవారం ఉదయం ఐదు గంటల నుండి కడప జిల్లా బద్వేల్ వేద పండితులు హోమాలు నిర్వహించి పూజా కార్యక్రమాలు చేశారు ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## కొండపై నుండి జారి జలపాతములో పడి అడవి కణితి మృతి



**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 3**

చంద్రశేఖరపురం మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన భైరవకోనలో అరుదైన అడవి కణితి ప్రమాదవశాత్తు కొండపై నుండి జారీ జలపాతంలో పడి మృతి చెందింది. ఆదివారం అర్ధరాత్రి సమయంలో అడవి కణితి నీటిలో మృతి చెందినట్లు గుర్తించిన భైరవకోన సభ్యులు కనిగిరి అటవీ శాఖ రేంజర్ అధికారి ఉమామహేశ్వర్ రెడ్డి కి సమాచారం అందించారు. రేంజర్ ఉమామహేశ్వర్ రెడ్డి ఆదేశాలతో అటవీ శాఖ ఎఫ్ఎస్ఓ లు అలీం, వెంకటేశ్వర్లు, శ్రీహరి లు ఆధ్వర్యంలో డిజీ పేట పశువైద్యాధికారి షేక్ మునీర్ అడవి కణితి మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి, పంచనామా అనంతరం మృతదేహాన్ని అక్కడే ఖననం చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది భువనగిరి ఆదినారాయణ, అటవీ శాఖ సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల జంటకు ఘనంగా వివాహం



**కార్పొరేషన్ పెన్ పవర్, ఒంగోలు మార్చి03**

సూర్య శ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు షేక్ షహనాజ్, సర్దార్ భాష దంపతులు ఆధ్వర్యంలో ఒంగోలు కర్నూల్ రోడ్ లో ట్రస్టు కార్యాలయం నందు దివ్యాంగులైన వరుడు కన్నా శ్రీనివాసరావు వధువు మేకల దివ్య లకు క్రిస్టియన్ సంప్రదాయంలో చర్చి ఫాదర్ ఘనంగా వివాహం జరిపించారు. ఈ వివాహ కార్యక్రమంలో మానవతా సేవా సంస్థ అధ్యక్షులు మారెళ్ళ సుబ్బారావు, బీసీ సమైక్య సమితి రాష్ట్ర అధ్యక్షుల సినీ నటులు దన్నారపు మస్తాన్ రావు, షాబానా భాను,వాసవి క్లబ్ నాయకులు నేరెళ్ల శ్రీనివాసరావు, జనసేన శ్రీనివాస రావు తోపాటు ట్రస్టులోని దివ్యాంగులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం విందుభోజనం ఏర్పాటు చేశారు.

# ఎమ్మెల్యే పై విమర్శలు మాని అభివృద్ధికి పాటుపడండి

**ప్రజలు ఓట్లు వేసి గెలిపించిన ఎమ్మెల్యేను విమర్శించే స్థాయి మీది కాదు.**

**అవినీతి పై ప్రశ్నించితే అరెస్టులా...**

**నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతి అందరికితెలుసు.**

**ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురిచేస్తున్న కూటమి ప్రభుత్వం**



**పుల్లల చెరువు పెన్ పవర్ మార్చి 3**

కూటమి ప్రభుత్వ నాయకులు ఎమ్మెల్యే తాటి పర్తి చంద్రశేఖర్ పై చేస్తున్నా ఆరోపణలను ఖండించిన పుల్లల చెరువు వైఎస్ఆర్సీపీ మండల నాయకులు.ప్రజలు మీకు అధికారం ఇచ్చినది మీ ఇష్టమొచ్చినట్లు వ్యవహరించటానికి కాదని చాపల మడుగు సర్పంచ్ సత్తి రెడ్డి అన్నారు. కూటమి నాయకులు అధికారం చేజిక్కించుకున్నాకా ప్రజలను, ప్రతిపక్ష నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూన్నారని ధ్వజమెత్తారు.కూటమి ప్రభుత్వంలో పించన్లు తప్పా ఇంకేమి చేస్తున్నారనీ ఆయన ప్రశ్నించారు.ఈ సంధర్భంగా వైసీపీ నాయకులు రఘు,ఉమారెడ్డి,రాములు, కోటిరెడ్డి మాట్లాడుతూ పుల్లల చెరువు మండలంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని, కూటమి మండల నాయకులు ప్రోటోకాల్ గురించి మాట్లాడే ముందు మండలంలో ఉన్న సమస్యల పై శ్రద్ధ చూపాలనీ వారన్నారు.మండలానికి ప్రత్యేకమైన నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి తోడ్పాలని అన్నారు.

**ఇన్చార్జి చేసిన అభివృద్ధి ఎక్కడా..?**

ఎమ్మెల్యేనీ విమర్శించే పై పెట్టిన శ్రద్ధ నియోజకవర్గంలో ఉన్న సమస్యలపై పెట్టి, కూటమి అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయాలని వారన్నారు.

**కూటమి పార్టీ నాయకులు దోచుకోవటం తప్పా... అభివృద్ధి శూన్యం**

పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నాయకులు ఎలా సంపాదించుకోవాలో తపన తప్పా, గ్రామాల అభివృద్ధి చేయాలన్న ఆలోచన కూడా వాళ్ళకి లేదు.దోచుకోవడం..దాచుకోవటమే కూటమి నాయకుల అజెండా అని వారు విమర్శించారు. బియ్యం వ్యాపారం ఎలా చెయ్యాలి,మందు వ్యాపారం ఎలా చెయ్యాలి, ఏ గ్రామలల్లో బెల్టు షాపులు నిర్వహించాలి,వాటాలు ఎలా పంచుకోవాలి అనే ఆలోచన తప్పా వారికీ వేరే ఆలోచన లేదని వారన్నారు.

**మీ సొంత పంచాయితీలో సర్పంచ్ ని గెలిపించుకొని మీరా ఎమ్మెల్యేనీ విమర్శించించేది..!**

కూటమి ఇన్చార్జి గూడూరీ ఎరీక్షన్ బాబు స్వంత గ్రామపంచాయతీలో సర్పంచ్ నీ గెలిపించుకోలేని నీవు మా ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్ గురించి మాట్లాడే అరత నీకు లేదని వారు ఎద్దేవా చేశారు. ప్రోటో కాల్ మీ ఇచ్చేది కాదని, నియోజకవర్గ ప్రజలే చంద్రశేఖర్ నీ ఆశీర్వదించి ఎమ్మెల్యేగా ఎన్నుకొన్నారని వారు గుర్తు చేశారు. మీరు గెలవకపోయినా అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తున్నారని వారు అన్నారు. మీకు చేతనైతే ప్రత్యేక నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయండి అంతేకానీ కక్ష సాధింపులకు వెళ్ళవద్దని వారు సూచించారు.ఎమ్మెల్యే నీ విమర్శించించే స్థాయి మీకు లేదనీ వీలైతే నియోజకవర్గం అభివృద్ధి చేసి చూపించాలన్నారు. గతంలో టీడీపీ అధికారంలో ఉన్నపుడు వెలుగొండకు ఎన్నిసార్లు నిధులు కేటాయించారు..? శ్వేత పత్రం విడుదల చేయాలని వాళ్లు డిమాండ్ చేశారు. మీకు చేతనైతే వెలుగొండ ప్రాజెక్ట్ మీరు కేటాయించిన నిధులపై చర్చకు సిద్ధమా అని సవాల్ చేశారు.

అంతేగాని వ్యక్తి గత విమర్శలు తగవనీ అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఎక్కడ? ఎన్నికల సమయమును ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు. ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామన్నారు. ప్రజా వ్యవస్థను తప్పుదోవ పట్టించి, భయభ్రాంతులు చేయటం సరైన పద్ధతీ కాదని ఇచ్చిన హామీలు నిలపెట్టుకోకపోతె ప్రజలు బుద్ధిచెబుతారని హెచ్చరించారు.

**అవినీతి పై పశ్నించటం తప్పా...**

నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రశ్నించడం తప్ప అని వైసిపి నాయకులు దుయ్యబట్టారు. చేసేది శివ పూజ దూరేది గుడిసెలోకని అన్న సామెతగా కూటమి నాయకులు వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. అవినీతిపై ఎవరు ప్రశ్నిస్తే వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ అరెస్టులు చేయిస్తున్నారని ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అరాచకాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలి

**ఐ సి డీఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సుధా మారుతి**



**పొదిలి, పెన్ పవర్ మార్చి 3**

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ గట్టి కృషి చేయాలని పొదిలి ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ సుధా మారుతి కోరారు ఈనెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు వివిధ కార్యక్రమాలను మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు అందులో భాగంగా సోమవారం నాడు మండలంలోని మూగచింతల గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో సమావేశం జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సుధా మారుతి మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల సమాజానికి నష్టం వాటిల్లుతుందన్నారు తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఆడపిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు అంతేతప్ప బాలికల కు వివాహాలు జరపడం, మంచి పద్ధతి కాదన్నారు అంతేకాక బాల్యవివాహం చట్టరీత్యా నేరమని ఆమె హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్లు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటుకున్న ఆటో డ్రైవర్

**పామూరు, పెన్ పవర్, మార్చి 03**

గుర్తుతెలియని ప్రయాణికుడు లాప్టాప్ బ్యాక్ పోగొట్టుకున్నాడు ఎస్సై కి టి కిషోర్ బాబు అప్పగించడం ద్వారా ఓ ఆటో డ్రైవర్ తన నిజాయితీని చాటుకున్నాడు. ఈ ఘటన పామూరు లో చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం స్థానిక నెల్లూరు రోడ్ లో గల విరాట్ నగర్ జంక్షన్ వద్ద రోడ్లో ఎవరో గుర్తు తెలియని ప్రయాణికులు లాప్టాప్ బ్యాగ్ పోగొట్టుకున్నారు. పట్టణానికి చెందిన లక్కన బోయిన నారాయణ అను ఆటో డ్రైవర్ అటుగా వెళ్తుండగా రోడ్డు పైన కిందపడిన ఉన్న బ్యాగును తీసుకొని నిజాయితీగా పాముర పోలీస్ స్టేషన్లో అప్పగించారు. ఎస్సై టి కిషోర్ బాబు మాట్లాడుతూ ఎవరైనా లాప్టాప్ బ్యాగ్ ఆ ప్రాంతంలో పోయి ఉంటే సంబంధించిన ఆధారాలు తీసుకొని పామూరు పోలీస్ స్టేషన్ ను సంప్రదించవలసిందిగా కోరారు.



# ఉద్యోగాల పేరుతో మోసం

### కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరిక



**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 03**

మాయ మాటలు చెప్పి జాబ్ మోసాలకు పాల్పడే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ హెచ్చరించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 78 ఫిర్యాదులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని....తన కుమార్తె వివాహం,చదువు నిమిత్తం దాచుకున్న ఐదు లక్షలు డబ్బులు చీమకుర్తి మండలానికి చెందిన ఒక వ్యక్తి గృహం కొనుగోలు నిమిత్తం అప్పుగా తీసుకొని నాలుగు నెలలలో తిరిగి ఇస్తానని చెప్పి, మూడు సంవత్సరాల గడుస్తున్నా ఇవ్వటం లేదని, డబ్బులు అడుగుతుంటే దాడి చేయటానికి వస్తున్నారని నేలటూరుకు చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేశారు. తనతో పాటు మరో ఐదుగురికి ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మబలికి ఎంప్లాయిమెంట్ ఆఫీస్ కు చెందిన ఒక వ్యక్తి ఒక్కొక్కరి వద్ద నుండి రూ.1,50,000/- డబ్బులు తీసుకొని, ఉద్యోగం ఇప్పించకుండా మోసం చేయడమే కాకుండా కట్టిన డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని, తనకు న్యాయం చెయ్యమని దర్శి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రూరల్ సీఐ యన్.శ్రీకాంత్ బాబు, మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుధాకర్, సిసిఎస్ సీఐ జగదీష్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆప్కాస్ రద్దు ఆలోచన ఉపసంహరించుకోవాలి

### ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా సమితి డిమాండ్





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి03**

రాష్ట్ర ప్రభుత్వం ఆప్కాస్ విధానం రద్దుచేసి,ప్రయివేట్ కాంట్రాక్ట్ విధానం తేవాలని ప్రకటించడం ఉపసంహారంచుకోవాలని ఏ. పి. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు యస్. డి.సర్దార్ డిమాండ్ చేశారు. ఏ. పి. మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా ఈరోజు ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా అధ్యక్షత వహించి కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆప్కాస్ రద్దు విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వ%ళి% విరమించుకోవాలని, కార్మికులని ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పడం సరికాదని, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఒంగోలు నగరంలో పనిచేసిన మేస్త్రీలందరినీ విధుల్లోకి తీసుకోవాలని ఐదు నెలలైనా పాలకుల స్పందించలేదని, కార్మికులపై రాజకీయ జోక్యం ఆపాలని, కార్మికులందరినీ పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఔట్సోర్సింగ్ కార్మికులను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పచెపితే వేతనాలు పియఫ్ ఈఎస్ఐలు సరిగా చెల్లించరని. కార్మిక వర్గం శ్రమదోపిడికి గురవుతుందని విధానాన్ని విరమించుకోవాలని మున్సిపల్ కార్మికులందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్కా గృహాలు నిర్మించాలని మున్సిపల్ వర్కర్స్ కాలనీలు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీజిల్లా నాయకులు శ్రీరామ్ శ్రీనివాసరావు, యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాసర్, ఆదినారాయణ, ఏఐటీయూసీ జిల్లా సమితి తరపున రాష్ట్ర ప్రభుత్వానికి అంద చేయవలసిందిగా డిఆర్ఓ ఓబులేసు కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు హరి బాబు,కిరణ్, శేషయ్య, చెన్నయ్య, వెంకటేశ్వర్లు, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# బాలికల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిదీ

### - జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా








**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి 03**

బాలికలు స్వేచ్ఛగా ఎదిగేలా వారి హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా సోమవారం ఒంగోలులోని ప్రభుత్వ ఆసుపత్రి (రిమ్స్) నుంచి నెల్లూరు బస్టాండు సెంటర్ వరకూ నిర్వహించిన క్యాండిల్ ర్యాలీని ఆమె ప్రారంభించారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో మహిళలు, నర్సింగ్ కాలేజీ విద్యార్థినులు సుమారు 1000 మంది వరకు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వారోత్సవాలలో భాగంగా ప్రతిరోజు ఒక ఇతివృత్తంతో జిల్లావ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగానే ' బాల్యవివాహాల రహిత ప్రకాశం జిల్లా ' ఆవిష్కరణ కోసం ప్రజలలో చైతన్యం కలిగించేలా ఈ క్యాండిల్ ర్యాలీని చేపట్టినట్లు తెలిపారు. కనీసం 18 ఏళ్లు నిండే వరకూ ఆడపిల్లలకు వివాహం చేయకుండా వారిని చదివించాలని తల్లిదండ్రులకు కలెక్టర్ సూచించారు. బాల్యవివాహం చేసుకోబోనని ప్రతి ఆడపిల్ల కూడా సంకల్పం తీసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. బాలికల ఆరోగ్యము, హక్కులను కాపాడేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, పలువురు సి.డి.పి.ఓ.లు, అంగన్వాడి వర్కర్లు, ఆశాలు, ఏ. ఎన్.ఎం.లు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

### తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

**చంద్రశేఖరపురం, పెన్ పవర్, మార్చి 3**




ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఊసా వెంకటేశ్వర్లు కోరారు. ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మండలంలోని ఆర్కేపల్లి, డీటి పల్లి గ్రామాలకు చెందిన దళితులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని అనేక గ్రామాలలో పేద ప్రజలకు ఇల్లు లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నారన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో ఇల్లు ప్రతి ఒక్కరికి ఇల్లు నిర్మించి ఇస్తామంటూ హంగామా చేశారని మండలంలో ఏ ఒక్కరికి కూడా ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుత టిడిపి ప్రభుత్వం లోనైనా సొంత ఇంటి కల నెరవేరుతుందేమోనని పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది నెలలు గడిచినా కూడా పేదలకు ఇంటి స్థలాల గురించి పట్టించుకోకపోవడంతో పేదలు



నిరాశకు లోనవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు స్పందించి ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఆమేరకు డిప్యూటీ తహసీల్దార్ పి వెంకటేశ్వర్లు కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పోట్లూరి పుల్లయ్య, రాగి యోహాన్, పొట్లూరి లక్ష్మణ్, ఆర్కెపల్లి, డిటిపల్లి గ్రామాల దళిత మహిళలు పాల్గొన్నారు.

# అర్జీల పై పరిష్కారంపై దృష్టి సారించాలి

### - జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా

**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి03**

ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో వచ్చే అర్జీల పై సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జిల్లా కరక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన మీ కోసం





కార్యక్రమంలో జాయింట్ కలెక్టరు ఆర్.గోపాలకృష్ణ తో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వీటిని ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించాలని స్పష్టం చేశారు. మీ కోసం కార్యక్రమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్న నేపథ్యంలో అర్జీదారుల సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపాలన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నందున ప్రతి ఒక్క అర్జీ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి, వాటికి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కారం చూపాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. వచ్చిన అర్జీలను నిర్దేశించిన గడువులోపు పరిష్కరించాలని, ఎట్టి పరిస్థితిల్లోనూ అర్జీలు రీఓపెన్ కాకుండా చూడాలని ఆమె ఆదేశించారు. అధికారులు ప్రతి రోజు లాగిన్ అయి ఆన్ లైన్ లో వచ్చిన తన వినతులను చూడాలని ఆమె చెప్పారు. సాంకేతిక సమస్యల వలన క్షేత్ర స్థాయిలో పరష్కరించనటివంటి అర్జీలు వస్తే ఆ విషయాన్ని ప్రజలకు అప్పుడే స్పష్టం చేయాలన్నారు.. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి.చిన ఓబులేసు, డిప్యూటి కలెక్టర్లు జాన్సన్, పార్థసారధి, వరకుమార్, విజయజ్యోతి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## 16 రోజుల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు

**గిద్దలూరు పెన్ పవర్ మార్చి 3**

రాచర్ల మండలం, అనుమలపల్లె గ్రామంలో శ్రీ జీవనమూర్తి స్వామి ఆలయంలో నిర్వహించిన 16 రోజుల పండుగ కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే సోదరుడు ముత్తుముల కృష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ను అలయకమిటీ దుశ్శాలువ పూలమాల లతో ఘనంగా సత్కరించారు .ఈ కార్యక్రమంలో అలయకమిటీ సభ్యులు, గ్రామ నాయకులు . మండల నాయకులు, పాల్గోన్నారు.

# రూటు మార్చిన సైబర్ నేరగాళ్లు

### ప్రభుత్వ పథకాల పేరిట వల

**కనిగిరి, పెన్ పవర్ మార్చి 3**


సైబర్ నేరగాళ్లు రూటు మార్చారు. మొన్నటి వరకు పోలీసు అధికారులమని మీ మీద కేసులు నమోదయ్యాయని బెదిరించి బ్యాంకు ఖాతాలు ఖాళీ చేసిన దుండగులు... ఇప్పుడు ప్రభుత్వ పథకాల పేరిట అంగన్వాడీ కార్యకర్తలకు ఫోన్ చేసి గర్భిణులు, బాలింతల వివరాల సేకరిస్తున్నారు. లబ్ధి పేరిట వారి ఖాతాల్లో ఉన్న కొద్దిపాటి మొత్తాలను కాజేస్తున్నారు. వెలిగండ్ల, దర్శి తదితర ఐసీడీఎస్ ప్రాజెక్టల పరిధిలోని సిబ్బందితో పాటు... పలువురు ఏఎన్ఎంలకూ ఇలాంటి ఫోన్లు వచ్చాయి.

**లబ్ధి పేరిట ఖాతా ఖాళీ...**

అవగాహన కలిగిన కొందరు అంగన్వాడీలు ఆగంతకుల ఫోన్లకు స్పందించకపోయినా... కొందరు వివరాలు చెబుతున్నారు. వాటి ఆధారంగా కాల్ చేస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలోనే కొద్ది రోజుల క్రితం కనిగిరి పట్టణంలోని కొందరు గర్భిణులు, బాలింతలకు ఫోన్లు వచ్చాయి. ప్రభుత్వం కొత్తగా జననీ సురక్ష పథకం ప్రారంభించిందని... రూ.50 వేలు లబ్ధి చేకూరుతుందని చెప్పి బ్యాంకు ఖాతా, ఇతర వివరాలు తీసుకుని అందులో ఉన్న మొత్తం లాగేశారు. బాధితులు లబోదిబోమంటూ పోలీసులు, వైద్య ఆరోగ్య, మహిళా శిశు సంక్షేమ అధికారులకు ఫిర్యాదు చేశారు. విషయం సీడీపీవోలు, సూపర్ వైజర్లు, ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లడంతో... వారు అందరినీ అప్రమత్తం చేశారు. కొందరు కార్యకర్తలను హనీ ట్రాప్‌లోకి దించేందుకూ ఆగంతుకులు ప్రయత్నించినట్లు చెబుతున్నారు.

**అప్రమత్తం చేశాం...**

'అంగన్వాడీ కార్యకర్తలు, ఏఎన్ఎంలతో పాటు నగదు పోగొట్టుకున్న బాధితుల నుంచి ఫిర్యాదులు వచ్చాయి. వైద్యశాఖ నుంచి నేరుగా ఎవరూ ఫోన్ చేయరని... ఎవరూ ఎటువంటి వివరాలు చెప్పొద్దని అందరినీ అప్రమత్తం చేశాం. అనుమానితులు ఫోన్ చేస్తే వెంటనే తమకు లేదంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించిన'ట్లు డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఎ.సుజన తెలిపారు. 'ఈ విషయమై బాధితులు ఇచ్చిన ఆధారాలతో ప్రత్యేకంగా దృష్టి సారించి విచారణ చేపడుతున్న'ట్లు సీఐ ఖాజావలి తెలిపారు.



## మహిళా సాధికారిక వారోత్సవాలు నిర్వహించిన పోలీసు అధికారులు

**ఇంకొల్లు, పెన్ పవర్, మార్చ్ 03**

మహిళ సాధికారిక వారోత్సవాలలో భాగంగా బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు ఇంకొల్లు లో "యోగ శిబిరం", హెల్త్ క్యాంపు కార్యక్రమం పోలీసు అధికారులు ఆదివారం ఏర్పాటు చేశారు. ఇంకొల్లు పోలీస్ స్టేషన్ లో మహిళా ఫిర్యాదులను స్వీకరించడానికి ప్రత్యేక "ఉమెన్ హెల్ప్ డెస్క్" ఏర్పాటు చేసినట్లు సర్కిల్ సిఐ రమణయ్య తెలిపారు. ప్రతి ఒక్కరూ యోగ నిర్వహించడం వల్ల ఆరోగ్యంగా ఉంటారని ఇంకొల్లు ఎస్సై సురేష్ అన్నారు.




పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## పురపాలక సంఘ పరిధిలోని అన్ని పన్నులను వెంటనే చెల్లించాలి

### ఈ ఏడాది వడ్డీ మాఫీ లేదు

### మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు



**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి3:**

చిలకలూరిపేట పురపాలక సంఘ పరిధిలోని ఆస్తి పన్ను నీటి పన్ను ను వెంటనే చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి దోహదపడాలని మున్సిపల్ కమిషనర్ పి శ్రీహరిబాబుబాబు చెప్పారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది ఆస్తి పన్ను మినహాయింపు లేదని ప్రభుత్వం ఇప్పటికే స్పష్టం చేసిందని వెల్లడించారు. ఆస్తి పన్ను చెల్లించకపోతే వడ్డీలు పెరిగి ఇబ్బందులు పడే అవకాశం ఉందని, మార్చి 31వ తేదీగా ఆస్తి పన్ను కుళాయిల పన్నులను వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. పన్నులను ఆన్లైన్ ద్వారా గాని సచివాలయం ద్వారా గాని మున్సిపాలిటీలో ఏర్పాటుచేసిన కౌంటర్ ద్వారా గాని లేదా వాట్సాప్ ద్వారా కూడా చెల్లించి తగు రసీదు పొందాలని కోరారు.

## గుంటూరు జైలుకు పోసాని...



**పెన్ పవర్ నరసరావుపేట మార్చి3**

సినీ నటుడు,దర్శకుడు, వై సి పి నాయకుడిగా వెలుగొందిన పోసాని కృష్ణమురళి నీ గుంటూరు జైలు కు పంపారు. ఆయన ప్రస్తుతం రాజంపేట జైలులో ఉండగా నరసరావుపేట 2 టౌన్ లో ఉన్న పాత కేసులో పి.టి.వారెంట్ పై 2 టౌన్ సి ఐ హైమారావు సిబ్బంది రాజం పేట జైలు నుంచి తీసుకువచ్చి నరసరావుపేట మొదటి అదనపు సివిల్ జడ్జి కోర్టు లో హాజరు పరిచారు.ఇన్చార్జి న్యాయాధికారి పోసాని కృష్ణమురళి కి 13 వరకు రిమాండ్ విధించారు. దీంతో ఆయనను గుంటూరు జిల్లా జైలు కు పోలీసులు తరలించారు. పోసాని నీ కోర్టు వద్దకు తెచ్చినప్పుడు మాజీ ఎం ఎల్ ఏ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి,పార్టీ నేతలు,కార్యకర్తలు వచ్చి పోసాని కి నైతిక మద్దతు పలికారు.పోసాని కృష్ణమురళి పై తప్పుడు కేసులు నమోదు చేసి వేధిస్తున్నారని గోపిరెడ్డి ప్రభుత్వాన్ని నిందించారు.

## పోగాకు కోనుగోలు కమిషన్ ఏజంట్ల ధగా

### తూకంలో తేడాల గుట్టు రట్టు

**పెన్ పవర్ చిలకలూరిపేట మార్చి3:**

పల్నాడు తూకల్లో అవకతవకలకు పాల్పడు రైతులను మోసం చేస్తున్న కమిషన్ ఏజెంట్ల బండారాన్ని సోమవారం తూనికల కొలతల శాఖ అధికారి బట్టబయలు చేశారు. సత్తెనపల్లి రూరల్ మండలం కట్టవారిపాలెం మెయిన్ రోడ్డు పక్కన పొగాకు పొలాల్లో రైతుల వద్ద నుండి కమిషన్ ఏజెంట్లు పొగాకు కొనుగోలు చేస్తున్నారు. అటుగా వస్తున్న తూనికల కొలతల శాఖ అధికారి గమనించి, కమీషన ఏజెంట్ల వద్ద ఉన్న కాటాలను ఆకస్మికంగా తనిఖీ చేయడంతో కమిషన్ ఏజెంట్ల గుట్టురట్టయింది. రైతులను 10 కేజీలకు ఒకటి, రెండు కేజీల చొప్పున తూకంలో తేడా చూపిస్తూ రైతులను కమిషన్ ఏజెంట్లు దగా చేస్తున్నారని, తూనికల కొలతల శాఖ అధికారి సీఐ ఎస్ కే జాన్ సైదా అన్నారు. రిమోట్ కంట్రోల్ ద్వారా వేయింగ్ మిషన్ లను ఆపరేట్ చేస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన, శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని, తూనికల కొలతల శాఖ అధికారి సీఐ ఎస్ కే జాన్ సైదా వారిని హెచ్చరించారు. రైతులు ఎవరు మోసపోవద్దని ఏదైనా అనుమానం వస్తే వెంటనే మమ్మల్ని సంప్రదించాలని రైతులను కోరారు.



# ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతున్న పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్

### ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశాం

### మాల్ ప్రాక్టీస్ కి పాల్పడిన, సహకరించిన కఠిన చర్యలు తీసుకుంటాం -జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్







**చీరాల, పెన్ పవర్, మార్చ్ 03**

ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరిగేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని జిల్లా అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్ తెలిపారు. మార్చి 3న సోమవారం చీరాల లోని ఎకెపి – పికె జూనియర్ కళాశాల, వి.ఆర్.ఎస్ – వై.ఆర్.ఎన్ కళాశాలలోని ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షా కేంద్రాలను అడిషనల్ ఎస్పీ స్వయంగా సందర్శించి పరీక్షలు జరుగుతున్న తీరును పరిశీలించారు. అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరిస్తూ మాల్ ప్రాక్టీస్ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, పరీక్ష పూర్తయిన తరువాత సీల్ వేసిన సమాధాన పత్రాలను తగిన ఎస్కార్ట్ తో సంబంధిత కార్యాలయాలకు చేర్చాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 36 పరీక్ష కేంద్రాలలో సోమవారం నుండి ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రతి ఒక్క పరీక్ష కేంద్రం వద్ద జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో వుందన్నారు. దగ్గరలో వున్న జిరాక్స్ షాప్ లు, ఇంటర్నెట్ సెంటర్ లను పరీక్షలు జరుగుతున్న సమయంలో మూసివేయాలని ఆదేశించామని తెలిపారు. పరీక్ష కేంద్రాలలోకి ప్రవేశించే ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి అనుమతించడం జరుగుతుందన్నారు. సెల్ ఫోన్ లు, స్మార్ట్, డిజిటల్ వాచ్ లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదన్నారు. చీరాలలో ఎకెపి – పికె జూనియర్ కళాశాల, వి.ఆర్.ఎస్ – వై.ఆర్.ఎన్ కళాశాలలోని ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చెయ్యడం జరిగిందన్నారు. ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేందుకు పటిష్ట చర్యలు తీసుకున్నామని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

# అధికారులూ.... మాకు దారి చూపరూ...



**వేటపాలెం, పెన్ పవర్, మార్చ్ 03**

వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయితీ పెట్రోల్ బంక్ వెనుక ఎస్సీ కాలనీలోని రోడ్లు ఆక్రమణకు గురై స్థానికులను బాగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. వివరాలు లోకి వెళితే ఎస్సీ కాలనీవాసులు రోడ్డు ఆక్రమణ గురించి పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారి సమస్య పరిష్కరించబడలేదు. రోడ్డు సగం ఆక్రమణకు గురి కాగా మిగిలిన సగం చిల్ల చెట్లతో నిండిపోయి దారి పూర్తిగా మూసుకుపోయిన వైనం కనిపిస్తుంది. రాత్రి సమయములో ఆ రోడ్లపై వాహనాల ప్రయాణం నల్లేరు మీద నడకలా మారింది. ప్రమాదాలు జరుగుతున్న ఆ రోడ్లపై మరణాలు సంభవిస్తే తప్ప అధికారులు స్పందించరేమో అని స్థానికులు వాపోతున్నారు. గల్లీ ఆక్రమణదారులతో పంచాయితీ అధికారులు లాలూచీపడి ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ గల్లీని పట్టించుకోవడం లేదు అని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గల్లీ ఆక్రమణలను తొలగించి ప్రమాదాల నుండి కాపాడవలసిందిగా కోరుతున్నారు.



## వేటపాలెం ఎస్సై ఆధ్వర్యంలో వ్యాస రచన పోటీలు







**వేటపాలెం, పెన్ పవర్, మార్చ్ 03**

పోలీసు శాఖ నిర్వహిస్తున్న మహిళా సాధికారత వారోత్సవాల్లో భాగంగా సోమవారం వేటపాలెం ఎస్సై వెంకటేశ్వర్లు స్థానిక జడ్పీ హైస్కూల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు- వాటి పరిష్కారంలో పోలీసుల పాత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మహిళల రక్షణకు ఉన్న వివిధ చట్టాల గురించి వారికి వివరించారు.మహిళలకు పోలీసుల తోడ్పాటు ఎప్పుడూ ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.హెడ్మాస్టర్,టీచర్లు పాల్గొన్నారు.

# వీధి దీపాలకు మరమ్మత్తులు



**కందుకూరు పెన్ పవర్ మార్చి 3**

మండలంలోని కోవూరు పంచాయతీలో వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. సోమవారం మండలంలోని కోవూరు పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో వీధిలైట్లకు మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా మాధవరావు మాట్లాడుతూ వీధి దీపాలు మరమ్మతులకు గురై వీధి దీపాలు వెలగడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. సర్పంచ్ పర్యవేక్షణలో విద్యుత్ సిబ్బంది మరమ్మతులు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.

# హాస్పిటల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**కందుకూరు పెన్ పవర్ మార్చి 3:**

కందుకూరు ప్రభుత్వ వైద్యశాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు సమస్యలు పరిష్కరించాలని సోమవారం హాస్పటల్ ఎదురు నిరసన తెలియజేసారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ మాజీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి సురేష్ బాబు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల ఆరు నెలలుగా కాంట్రాక్టర్ కార్మికులకు చెల్లించాల్సిన ప్రావిడెంట్ ఫండ్ (పి ఎఫ్) చెల్లించకుండా కాలయాపన చేస్తున్నారని అదేవిధంగా గత నాలుగు నెలల నుండి జీతాలు లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న అధికారులు కాంట్రాక్టర్ పట్టించుకోవడంలేదని ఆయన అన్నారు. ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఆనందమోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ ఏరియా వైద్యశాల ఎప్పుడు శుభ్రపరుస్తూ రోగులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులపై అధికారులు, కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకుండా వారి కుటుంబాలకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నారని ఇటీవల హాస్పిటల్ భవనం విస్తీర్ణం పెరిగిందని అయినా పారిశుద్ధ కార్మికులు సంఖ్య పెంచకుండా ఉన్న కార్మికులపై పని భారం మోపుతున్నారని ఆయన అన్నారు. వారి సమస్యలు త్వరగా పరిష్కరించకపోతే భవిష్యత్తులో దశల వారి ఉద్యమాలకు సిద్ధమవుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటరత్నం, ఖాజాబీ, చిన్నమ్మాయి, రాజు తదితర కార్మికుల పాల్గొన్నారు.



# శ్రీధర్ బాబు కి పొగాకు రైతుల ఘన సన్మానం






**కందుకూరు పెన్ పవర్ మార్చి 3**

గత 7 సంవత్సరాలుగా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు పొగాకు బోర్డులో వివిధ హోదాలలో పనిచేసి బదిలీ అవుతున్న సందర్భంగా కందుకూరు పొగాకు బోర్డు రైతుల ఆధ్వర్యంలో సోమవారం నాడు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, పొగాకు బోర్డు సిబ్బంది ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అద్దంకి శ్రీధర్ బాబు చేసిన మంచి పనులను కొనియాడారు. అద్దంకి శ్రీధర్ బాబు రైతులకి గత 2 సంవత్సరాల కాలంలో ఎటువంటి పెనాల్టీ లేకుండా అధికంగా పండించిన పొగాకును అమ్మించుట ద్వారా దాదాపు రైతులకు 100 కోట్లు పైగా లాభం చేకూర్చారని అలాగే పొగాకు చూరను వేలం ప్రక్రియ ద్వారా అమ్మించి, పొగాకు అమ్మకాలు రైతుల అకౌంట్లోకి 15 రోజుల నుండి 8 రోజులుకు తగ్గించి వారి అకౌంట్లోకి జమ చేసే విధంగా చర్యలు చేపట్టారు. పొగాకు రైతులకు కావలసిన ఇతర ఇన్పుట్స్ సకాలంలో అందించడం, రైతు బ్యారన్ ఇన్సూరెన్స్ 2 లక్షల నుండి 6 లక్షల వరకు, పర్సనల్ ఇన్సూరెన్స్ 1 లక్ష నుండి 5 లక్షల వరకు పెంచడం మరియు వివిధ కార్యక్రమాలు చేపట్టారు పొగాకు బోర్డు ఆధునీకరణకై సుమారు కోటి యాభై లక్షలు రూపాయలతో పొగాకు బోర్డు వేలంకేంద్రమును ఆధునీకరణ చేపట్టడం జరిగిందని అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్ బాబు మాట్లాడుతూ పొగాకు రైతులకు సేవ చేసుకునే అవకాశం దొరికినందుకు చాలా సంతోషంగా ఉందని, రైతులు అడిగిన ప్రతి రైతు అభ్యర్థనను అన్నిటినీ పరిష్కరించి రైతులు సంతోషంగా ఉండేటట్లు పొగాకు రైతుల అభివృద్ధికి పొగాకు బోర్డు ఎల్లవేళలా కృషి చేస్తుందని గత 4 సంవత్సరములుగా పొగాకు రైతులకు మంచి ధరలు ఇప్పించడంలో పొగాకు బోర్డు తన వంతు కృషి చేసిందని పొగాకు రైతులు అందరూ గత 7 సంవత్సరాల కాలములో అన్ని విధములుగా సహాయ సహకారములు తనకు సహకరించినందుకు ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎం. లక్ష్మణరావు, వేలం నిర్వహణ అధికారి (ఆక్షన్స్) కే.వి. రామాంజనేయులు మరియు కందుకూరు -1,2 వేలం నిర్వహణ అధికారులు ఎమ్.కిరణ్ , బి. చంద్ర శేఖర్ , సీనియర్ గ్రేడింగ్ ఆఫీసర్లు శివ కుమార్ , రాజ్ గోపాల్ పొగాకు బోర్డు సిబ్బంది రైతు నాయకులు తాటికొండ రమణయ్య, గుండాల కొండ రెడ్డి, వడ్లమూడి రామకృష్ణ, పొగాకు రైతులు పాల్గొన్నారు.

# కనీస జాగ్రత్తలు పాటించండి

## చెవి సంబంధిత వ్యాధులను నివారించండి - డి ఎం హెచ్ ఓ టీ వెంకటేశ్వర్లు




**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ మార్చి03**

సర్వేంద్రియాలలో ముఖ్యభాగం అయిన చెవి గురించి ప్రజలందరూ జాగ్రత్తలు పాటించినట్లయితే చెవికి సంబంధించిన వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చని నిర్లక్ష్యం వహించినట్లు అయితే చెవిటి వారుగా మారుతారని డి ఎం హెచ్ ఓ టీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి ఆధ్వర్యంలో సోమవారం స్థానిక జీజీహెచ్ నందు ప్రపంచ వినికిడి దినోత్సవం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ "మారుతున్న మనస్తత్వాలు: అందరికీ చెవి, వినికిడి సంరక్షణను వాస్తవంగా మార్చడానికి మిమ్మల్ని మీరు శక్తివంతం చేసుకోండి!"ప్రపంచ వినికిడి దినోత్సవం వినికిడి లోపం, శ్రవణ సంబంధిత వ్యాధుల గురించి సాధారణ అపోహలు, కళంకం కలిగించే మనస్తత్వాలను పరిష్కరిస్తుంది. ఈ క్లిష్టమైన వినికిడి అవగాహన దినోత్సవం సామాన్య ప్రజలను వినికిడి లోపంపై ముందస్తు చర్యలు తీసుకోవడానికి, వినికిడి లోపాన్ని నివారించడానికి తమను తాము శక్తివంతం చేసుకోవాలని కోరుతుంది. అంతేకాకుండా, ఇది వినికిడి లోపంతో బాధపడుతున్న వారి గౌరవాన్ని నొక్కి చెబుతుంది. వారి పట్ల అగౌరవంగా ప్రవర్తించడాన్ని నిరుత్సాహపరుస్తుంది. ప్రపంచ జనాభాలో 5% కంటే ఎక్కువ మంది - దాదాపు 430 మిలియన్ల మందికి వినికిడి లోపం నివారించడానికి అత్యవసరంగా పునరావాసం అవసరమని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదించింది. ఇందులో 34 మిలియన్ల మంది పిల్లలు కూడా ఉన్నారు. వినికిడి లోపం గురించి అవగాహన అవసరాన్ని పరిష్కరించడానికి, డబ్ల్యూహెచ్ఓ ప్రతి సంవత్సరం మార్చి 3వ తేదీని ప్రపంచ వినికిడి దినోత్సవంగా జరుపుకుంటుంది. శబ్ద-ప్రేరిత వినికిడి నష్టం: ఈ వినికిడి నష్టం కచేరీ లౌడ్ స్పీకర్లు, నిర్మాణ పరికరాలు లేదా తుపాకీల వంటి శబ్ద కాలుష్యం వల్ల సంభవిస్తుంది. శబ్దం బహిర్గతం యొక్క తీవ్రతలు మరియు వ్యవధులు భిన్నంగా ఉండటం వల్ల తాత్కాలిక లేదా శాశ్వత వినికిడి నష్టం సంభవించవచ్చు. చెవి ఇన్ఫెక్షన్లు: లోపలి చెవి ఇన్ఫెక్షన్లు తాత్కాలిక లేదా శాశ్వత వినికిడి లోపానికి కారణమవుతాయి.

చెవిలో గుబిలి అధికంగా పేరుకుపోవడం: చెవిలో గుబిలి అనేది సెరుమినస్ గ్రంథి నుండి చెవి కాలువలో పేరుకుపోయే సహజ పదార్థం లోపలి చెవిని దుమ్ము, ధూళి గాయం నుండి రక్షిస్తుంది. అయితే, క్రమం తప్పకుండా చెవిలో గుబిలి పేరుకుపోవడం వల్ల చెవి కాలువలో అడ్డంకులు ఏర్పడి వినికిడి కష్టంగా ఉంటుంది. అందువల్ల, చెవి కాలువను క్రమం తప్పకుండా వైద్యుడిచే శుభ్రం చేయించుకోవడం చాలా అవసరం. వినికిడి లోపం యొక్క లక్షణాలను తీవ్రంగా పరిగణించండి. సంభాషణలు వినడంలో ఇబ్బంది లేదా మీ చెవుల్లో మోగడం వంటి ఏవైనా మార్పులను మీరు గమనించినట్లయితే, వెంటనే వైద్యుడిని లేదా ఆడియాలజిస్ట్‌ను సంప్రదించండి. పెద్ద శబ్దాల నుండి మీ వినికిడిని రక్షించుకోండి. సాధ్యమైనప్పుడల్లా పెద్ద శబ్దాలను నివారించండి. మీరు పెద్ద శబ్దాల చుట్టూ ఉంటే వినికిడి రక్షణను ధరించాలని వక్తలు సూచించారు. ఈ కార్యక్రములో డాక్టర్ భగీరధి యన్ .సి.డి., ఆర్.బి.ఎస్.కె నోడల్ అధికారి , డాక్టర్ ప్రీతమ్, డాక్టర్ అనిల్ , జిల్లా మాస్ మీడియా అధికారి డి. శ్రీనివాసులు , ఎపిడెమియాలోజిస్ట్ విక్టర్ బాబు, నర్సింగ్ విద్యార్థులు, యన్ .సి.డి. , ఆర్.బి.ఎస్.కె సిబ్బంది పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com